జీపీఎఫ్ పెండింగ్ బిల్లు చెల్లించాలి

ఎదులాపురం, జనవరి 23 : ఆదిలాబాద్ జిల్లాలోని ఉపాధ్యాయుల జీపీఎఫ్ పెండింగ్ 2023 సంవత్సరానికి సంబంధించిన బిల్లు త్వరగా చెల్లించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూర్‌సింగ్, నర్ర నవీన్ యాదవ్ గురువారం జడ్పీ సీఈవో జీతేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించిన వడ్డీ త్వరగా మంజూరు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ సుధాకర్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో రాజ్యాంగ పీఠికను చదివించాలి

బోథ్, జనవరి 23: విద్యాసంస్థల్లో భారత రాజ్యాంగ పీఠికను ప్రతి రోజూ ప్రార్థన సమయంలో చదివించాలని ధర్మ సమాజ్ పార్టీ మండలాధ్యక్షుడు కొండమడుగు గణేశ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని తపాల కార్యాలయంలో లక్ష పోస్టుకార్డుల ఉద్యమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డికి ఉత్తరాలు పంపించారు. కార్యక్రమంలో మండల శాఖ ఉపాధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి రమేశ్, గజానంద్, లక్ష్మణ్, నిఖిల్, అఖిల్, ఆకాశ్, ఉదయ్, స్వామి, శ్రీనివాస్, సంతోష్, వెంకట్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్

ముథోల్, జనవరి 23: నిర్మల్ జిల్లా ముథోల్‌లోని పీఏసీఎస్ బిద్రెల్లి సొసైటీలో విట్టోలి గ్రామానికి చెందిన లింగారావు, ఆష్టాకు చెందిన పోశెట్టిలకు క్రాప్ లోన్ ఉంది. వారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అంతకముందు వారు రూ.803తో ఎల్ ఐసీ చేయించుకున్నారు. దీంతో వారి కుటుంబీకులకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చెక్కును పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్ గౌడ్ అందజేశారు. చెక్కు అందజేసిన వారిలో వైస్ చైర్మన్ సాయిరాం, డైరెక్టర్లు సుదర్శన్, గోపి పటేల్, పద్మ, సీఈవో సాయారెడ్డి ఉన్నారు.

PUBLIC NOTICE

All the general public here by informed that **Smt.Dathurka Mounika W/o Laxman, Occ: Household, R/o H.no. 29-27, Shivajinagar – Khanapur, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the 1) plot no. 04 in Sy.nos. 190/1/2, 190/1/1/2, 190/3/2 & 190/4, admeasuring 1691.46 Sq. feet = 187.94 Sq. yards = 157.13 Sq. meters situated at Pembi village & Mandal, Dist. Nirmal, which is bounded by East:land of DathurkaLaxman, West : 33' wide road, North:Pembi to Shetpelly road, South: plot no.5 2) plot no. 53, 56 in Sy.nos. 190/1/1/2 & 190/4, admeasuring 330 Sq. yards situated at Pembi village & Mandal, Dist. Nirmal, which is bounded by East: 33' wide road, West: plot nos. 54, 55 & 58, North: plot no. 52, South: plot no.57. At present **Smt. Dathurka Mounika W/o Laxman** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch:Khanapur for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, Nirmal-504106,Cell:9959298938

గ్రామసభల్లో ప్రశ్నల పర్వం

- మూడో రోజు నిలదీతలు
- అర్హుల జాబితాపై అభ్యంతరాలు
- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు

కుభీర్: మార్కెట్ కమిటీ చైర్మన్‌ను నిలదీస్తున్న గ్రామస్తులు

లోకేశ్వరం: రాయపూర్ కాండ్లిలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

కుభీర్, జనవరి 23 : నిర్మల్ జిల్లా కుభీర్‌లో గురువారం నిర్వహించిన గ్రామసభకు భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సింధే ఆనంద్‌రావు పటేల్ హాజరయ్యారు. అనర్హులకు జాబితాలో చోటు కల్పించారంటూ రైతులు, ప్రజలు, నాయకులు అధికారులతో వాదనకు దిగారు. కల్పించుకున్న చైర్మన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు రైతులు రూ.2లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ చేసిందా మీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. మీ గ్రామ పంచాయతీ మీ వ్యవస్థ, మీ ఇష్టం..ఇలా జీపీకి తాళం వేసే ప్రయత్నం చేయడం, గ్రామ సభను రద్దు చేయడం తప్పు అంటూ అక్కడి నుంచి నిష్క్రమించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, మాజీ మండలాధ్యక్షుడు సావుల మల్లన్న, ఏశాల దత్తాత్రి, సోషల్ వర్కర్ సాప పండరి, పడిపెల్లి గంగాధర్, సంతోష్, బామన్ శేఖర్, కనకయ్య లబ్దిదారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎంపీడీవో నవనీత్ కుమార్ దిద్దుబాటు చర్యలను చేపట్టారు. వెంటనే రంజిని పంచాయతీ కార్యదర్శి గౌతంను కుభీర్ మేజర్ పంచాయతీకి ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మళ్లీ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు గ్రామసభ నిర్వహిస్తామని తెలిపారు.

నిలదీతల మధ్య గ్రామ సభలు

ఖానాపూర్ రూరల్, జనవరి 23: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బావాపూర్(ఆర్), దేశినాయక్‌తండా, దిలావర్‌పూర్, గోసంపల్లి, కొత్తపేట్, మేడంపల్లి, పాత తర్లపాడు, తర్లపాడ్, సుర్జాపూర్, కొలంగూడ, ఏర్వచింతల్ గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు ప్రజలను శాంతింపజేసే ప్రయత్నం చేయగా గ్రామస్తులు నిరాకరించడంతో అధికారులు అర్ధంతరంగా సభలు ముగించారు. ఈ సభల్లో తహసీల్దార్ శివరాజ్, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పలు శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

రసాభాసగా గ్రామసభలు

లోకేశ్వరం, జనవరి 23 : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి, రాజురా గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలు రసాభాసగా మారాయి. అర్హులకు రేషన్‌కార్డులు అందిస్తామని చెప్పిన అధికారులు, నాయకులు ఎక్కడంటూ ప్రశ్నించారు. అలాగే రుణమాఫీ, రైతు భరోసా, ఆరు గ్యారెంటీల హామీలు ఎక్కడ అంటూ గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులను, అధికారులను నిలదీశారు. రుణమాఫీకి అన్ని అర్హత ఉన్నా మాఫీ ఎందుకు కాలేదు అంటూ రైతులు అధికారులను నిలదీశారు. దరఖాస్తులు ఎన్నిసార్లు ఇచ్చిన ఎటువంటి లాభం లేదని, నచ్చజెప్పడానికి మాత్రమే గ్రామసభలు ఏర్పాటు చేశారని ప్రజలు తిరగబడ్డారు. దరఖాస్తులు ఇచ్చినా కూడా ఎటువంటి లాభం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆత్మీయ భరోసా పథకంలో అర్హులను కేటాయించాలి

సోన్, జనవరి 23: నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్, అనంతపేట్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభకు అధికారులు హాజరయ్యారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా పథకంలో పేర్లను చదివి వినిపించారు. ఆత్మీయ భరోసా పథకంలో భూమి ఉన్న వారికే పేర్లు కేటాయించారని అధికారులను నిలదీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయని ఇది నిరంతర పక్రియ అని జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తులు అందించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానంద్, ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

దిలావర్‌పూర్, జనవరి 23: మండలంలోని న్యూలోలం, కాల్వ, కాల్వతండా గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల జాబితాను అధికారులు చదివి వినిపించారు. అర్హుల పేర్లు జాబితాల్లో లేవని అధికారులను ప్రజలు నిలదీశారు. అర్హులైన వారు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ గ్రామ సభల్లో తహసీల్దార్ స్వాతి, ఎంపీడీవో అరుణరాణి, ఎంపీవో గోవర్ధన్, ఏపీవో దివ్యరెడ్డి, ఏవో రాజశేఖర్, ఏఈవోలు శ్రీవాణి, మౌనిక, పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్, కిరణ్, రైతులు పాల్గొన్నారు.

తలమడుగు, జనవరి 23 : ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కొత్తూరు, నందిగామ, సకినాపూర్, ఉండం గ్రామాల్లో గురువారం అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. కొత్తూరు గ్రామసభలో రైతులు తమకు రుణమాఫీ రాలేదని, రైతు కూలీ భరోసాలో అర్హులైన వారి పేర్లు లేవని అధికారులను ప్రశ్నించారు. ఈ సమావేశాల్లో మండల ప్రత్యేక అధికారి గజానన్, ఎంపీడీవో శేఖర్, తహసీల్దార్ రాజమోహన్, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రమోద్ రెడ్డి, ఏపీవో మేఘమాల, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

నేరడిగొండ, జనవరి 23 : నేరడిగొండ మండలంలోని బోథ్ ఎక్స్‌రోడ్డు వద్ద బైక్ అదుపు తప్పి బోల్తా పడడంతో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ నుంచి నార్నూర్‌కు బైక్‌పై లాల్‌షా, మడావి నితిన్ వెళ్తున్నారు. బోథ్ ఎక్స్‌రోడ్డు వద్ద అదుపుతప్పి పడిపోడవంతో గాయలయ్యాయి. స్థానికులు వెంటనే గమనించి అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు. ఇద్దరు నార్నూర్ మండలానికి చెందిన వారుగా గుర్తించారు.

విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదవాలి

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

సోన్, జనవరి 23 : ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సోఫినగర్ సమీపంలోని నిర్మల్ అర్బన్, సోన్ కేజీబీవీలను తనిఖీ చేశారు. స్టోర్ రూం, కిచెన్, డైనింగ్‌హాల్‌ను పరిశీలించారు. స్టోర్ రూంలో నిల్వ చేసిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి రోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు, నాసిరకం కూరగాయలను వినియోగించకూడదని, కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మమేకమై వారికి అభ్యాసం, లక్ష్యాలు, సబ్జెక్టుల వారీగా పాఠాలు బోధించి సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో కేజీబీవీల కో ఆర్డినేటర్ సలోమి కరుణ, ప్రత్యేకాధికారులు సుజాత, లతాదేవి, తహసీల్దార్ రాజు, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సదల్‌పూర్ జంగీ జాతర ప్రారంభం

పూజలు చేయడానికి వస్తున్న కొరంగే వంశీయులు

బేల, జనవరి 23: ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని సదల్‌పూర్‌లోని మహాదేవ్, బైరందేవ్ ఆలయ ఆవరణలో గురువారం జంగీ జాతర ప్రారంభమైంది. డోలు వాయిద్యాలు, భజన బృందాలు, డప్పు చప్పుళ్ల మధ్య కోరంగే సోనేరావ్ దంపతులు పూజలు చేశారు. ముందుగా కోనేరుకు పూజలు చేసి కోనేరులోని నీటితో విఘ్నేశ్వరుని పూజలు నిర్వహించి, అనంతరం స్వయంభూలింగంగా వెలసిన శివలింగానికి పంచామృతాలతో అభిషేకం, పూజలు చేశారు. అనంతరం బైరందేవ్‌కు పూజలు నిర్వహించి నూతన వస్త్రాలను అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , ఎస్ఐ దివ్యభారతి, భక్తులు పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న వీసీ

బాసర, జనవరి 23 : బాసర ఆర్జీయూకేటీ విద్యార్థులు విష్ణు నేషనల్ కాంక్రీట్ కానోపోటీల్లో రెండవ బహుమతిని సాధించి ప్రతిభ కనబరిచారు. నర్సాపూర్‌లోని బీవీ రాజు ఇనిస్టిట్యూట్‌లో జరిగిన ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ పోటీల్లో ట్రిపుల్ ఐటీకి చెందిన సీవిల్ ఇంజినీరింగ్ 14మంది విద్యార్థుల టీం వైకింగ్స్ తెలికైన కాంక్రీట్ పడవను రూపొందించి తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వీసీ గోవర్ధన్ అభినందించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసోసియేట్ డీన్ డాక్టర్ మహేశ్, సివిల్ ఇంజినీరింగ్ హెచ్‌వోడీ డాక్టర్ ఖలీల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగా గురువు విఠల్ రెడ్డికి వండర్ ఆఫ్ రికార్డులో చోటు

ఎదులాపురం, జనవరి 23 : యోగా గురువు విఠల్ రెడ్డి వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్నారు. గురువారం ఆదిలాబాద్ టీచర్‌కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో వండర్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు నరేందర్ గౌడ్, అరుణ్ కుమార్ రికార్డు నమోదు పత్రాలు అందజేసి సన్మానించారు. 28 నిమిషాల్లో 125 రౌండ్లు సూర్య నమస్కారాలు చేసి అంతర్జాతీయ రికార్డు సాధించినట్లు తెలిపారు. ప్రతి రోజూ ఇలా తప్పకుండా చేస్తుండడం అభినందనీయమని దీనిని వండర్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సుహాసిని రెడ్డి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రఫీ, యోగా శిష్యులు పాల్గొన్నారు.

లారీ బోల్తా: ప్రాణాలు కాపాడిన పోలీసులు

ఎదులాపురం, జనవరి 23: మధ్యప్రదేశ్ నుంచి ఆదిలాబాద్ వైపు మీదుగా వెళ్తున్న లారీ మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని 170 కాలనీ సమీపంలో అతివేగంగా, జాగ్రత్తగా నడపడంతో లారీ అర్ధరాత్రి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన మావల ఎస్ఐ విష్ణువర్ధన్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో క్లీనర్ గోపాల్‌కు స్వల్ప గాయాలతో బయటపడగా, డ్రైవర్ ముఖేష్ కుమార్ అందులో ఇరుక్కున్నాడు. పోలీసులు, స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది మూడు గంటల పాటు శ్రమించి ప్రాణాలు కాపాడారు. లారీ యజమాని వాస్తే నామ్‌దేవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో పల్లెలు అధ్వానం

ఇచ్చోడ: గేర్జం గ్రామంలో భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ఇచ్చోడ, జనవరి 23: కేసీఆర్ పాలనలో పచ్చగా మారిన పల్లెలు నేడు కాంగ్రెస్ పాలనలో అధ్వానంగా మారాయని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కేశవపట్నంలో సీసీ రోడ్డు, గేర్జం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు ముండే పాండురంగ్, ఎంపీటీసీలు సుభాష్, అల్తాఫ్, వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తేజాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

నేరడిగొండ, జనవరి 23 : తేజాపూర్ గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే చాలా అభివృద్ధి పనులకు నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. ఇంకా పూర్తి స్థాయిలో గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. అలాగే కుప్టి ప్రాజెక్టు విషయమై గ్రామస్తులు ఎమ్మెల్యేతో ప్రస్తావించారు. తప్పకుండా కుప్టి ప్రాజెక్టు పూర్తికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో రెండు సార్లు కుప్టి ప్రాజెక్టు గురించి ప్రస్తావించడం జరిగిందన్నారు. ఈ విషయమై ఇరిగేషన్ శాఖ మంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రాజెక్టు నిర్వాసితులకు అన్ని రకాలుగా ఆదుకోవాలనే జిల్లా అధికారులతో చర్చించామన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో నాలుగు మండలాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. అందుకే ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్తుంటే కొందరు రాజకీయంగా లబ్ధి జరుగుతుందని అడ్డుపడుతున్నట్లు తెలిసిందన్నారు. బాధిత నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతనే ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయని, కుప్టి ప్రాజెక్టు నిర్మాణం తప్పకుండా జరిగి తీరుతుందన్నారు. అనంతరం రెడ్డి సంఘం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ముందుగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పండరి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, కరణ్‌సింగ్, మదన్‌సింగ్, లక్ష్మణ్, రెడ్డి సంఘం కమిటీ సభ్యులు పోతారెడ్డి, రమణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు జీవన్‌రెడ్డి, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంచార వాహనం ప్రారంభం

ఎదులాపురం, జనవరి 23: హెచ్ఐవీపై అవగాహన నిర్ధారణ నిమిత్తమై సంచార వాహనాన్ని ప్రారంభించినట్లు డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ తెలిపారు. గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి సంచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ గజానన్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి వైనీ శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్ గోపి, డీపీఎం నాగరాజు, ఎస్‌వో బ్రహ్మానందం రెడ్డి పాల్గొన్నారు.

బాలుడు అదృశ్యం

12 గంటల లోపే పట్టుకున్న పోలీసులు

భైంసా, జనవరి 23: నిర్మల్ జిల్లా భైంసాలోని క్యాంపు ఆఫీస్‌లో కుభీర్ మండలం సిర్పెల్లి తండా-1 కు చెందిన బాలుడు తప్పిపోవడంతో కుటుంబీకులు భైంసా ఎస్పీ క్యాంపు ఆఫీసులో ఎస్పీ జానకి షర్మిలకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎస్పీ తప్పిపోయిన బాలుడి ఆచూకీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో 12 గంటలలోపే అదృశ్యమైన అతడిని మహారాష్ట్ర బొర్డర్‌లో పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్పీ జానకి షర్మిల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలుడి ఆచూకీలో తోడ్పాడిన కుభీర్ ఎస్ రవీందర్ టీంను అభినందించారు.

ప్రజా పాలన కౌంటర్ల పరిశీలన

తాంసి, జనవరి 23: ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని కప్పర్ల గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ సజావుగా సాగింది. మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట రమణ, గ్రామ ప్రత్యేకాధికారి రవీందర్ పథకాలకు అర్హులైన వారి జాబితాను చదివి వినిపించారు. అనంతరం అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన దరఖాస్తు కౌంటర్లను ఆదిలాబాద్ జాయింట్ కలెక్టర్ శ్యామల పరిశీలించారు. ఆమె వెంట డీఎస్పీ జీవన్ రెడ్డి, ఏఈవో శివ ప్రసాద్ ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

కుంటాల, జనవరి 23 : మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సెక్రటరీ సాయిలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నిర్మల్ జిల్లా కుంటాల మండలం కల్లూరులోని వాసవి డిగ్రీ కళాశాల ఆవరణలో శాంతియుత నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాసవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంబేద్కర్, కుమ్రం భీం విగ్రహాలకు వినతి

బేల, జనవరి 23: మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని గురువారం బేలలోని కీర్తన డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అంబేద్కర్, కుమ్రంభీం, శివాజీ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ పుష్ప మాట్లాడుతూ అధ్యాపకులకు వేతనాలు లేక, కళాశాల అద్దె కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సాగర్, సౌందర్య, అమోల్, బిందు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులను రెగ్యూలర్ చేయాలి

ఎదులాపురం, జనవరి 23 : విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర నాయకుడు సదానందం డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపి మద్దతుగా కూర్చున్నారు. కార్యక్రమంలో రాథోడ్ సంజునాయక్, సత్యవన్, విలాస్, వెంకటేశ్, నరేశ్, గణేశ్, దేవీదాస్ పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై నిరసన

నిర్మల్ అర్బన్, జనవరి 23: వైఎస్సార్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు, రేషన్‌కార్డుల దరఖాస్తుల సమస్యలపై గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. నిర్మల్‌లోని వైఎస్సార్ కాలనీలో, ఆదివాసీగూడలో సర్వే చేసిన జాబితాలో తమ పేర్లు రాకపోవడం, రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసిన వారి పేర్లు జాబితాలో లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంభు, జిల్లా నాయకులు పంద్రం ఆనంద్‌రావ్, సోయం సూర్యభాన్, ఉయిక భీంరావ్ పాల్గొన్నారు.

పాడి గేదెలతో ఆర్థిక పరిపుష్టి

భీంపూర్, జనవరి 23 : గిరిజన మహిళా రైతులు పాడి ఉత్పత్తితో అదనంగా ఆదాయం పొందుతూ ఆర్థికంగా పరిపుష్టి చెందాలని ఐటీడీఏ ఏపీవో జాదవ్ వసంత్‌రావ్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం రాజ్‌గడ్‌లో గురువారం ఐటీడీఏ , మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు జీవనోపాధి కోసం పాడి గేదెలను అందజేశారు. రాజ్‌గడ్, వడ్‌గాం, బేల్సరిరాంపూర్ గ్రామాలకు చెందిన 25 మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ. లక్ష విలువ చేసే రూ.25 లక్షల విలువ గల పాడి గేదెలను అందజేశారు. . కార్యక్రమంలో విజయ డెయిరీ డీడీ మధుసూదన్‌రావ్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు రాజేంద్రప్రసాద్, హబీబ్, అభిలాష్‌రెడ్డి , కార్యదర్శి శ్రావణి, నాయకులు చిన్ను, భీంరావ్, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఇచ్చోడ: మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఇచ్చోడ, జనవరి 23 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కోకస్‌మన్నూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలోని దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్, ఏపీవో నరేందర్ గౌడ్, గ్రామస్తులు పా